Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 165 ఆదివారం 28-04-2024 పేజీలు : 5



విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# పాలమూరుకు మోదీ 25 పైసలు కూడా ఇయ్యలే

-ఎందుకెయ్యాలె బీజేపీకి ఓటు?

-పనికిరాని నినాదాలు ఇచ్చినందుకా?

-ఒక్క హామీ కూడా నెరవేర్చనందుకా?

-మనకు మెడికల్ కాలేజీ ఇవ్వనందుకా?

-విభజన హామీలు అమలు చేయనందుకా?

మోటర్లకు మీటర్లు పెట్టమన్నందుకా?

-మన కోసం తన్లాడే నేను కావాల్నా?.. గాయిగత్తర మోదీ కావాల్నా?

-అక్కరకు రాని సుట్టం బీజేపీతో ఫాయిదా లేదు ..

-బీజేపీ, కాంగ్రెస్‌కు ముస్లింలు బుద్ధి చెప్పాలె..

-ఆ 2 పార్టీలకు కర్రుకాల్చి వాతపెట్టే సమయమొచ్చింది

నాగర్‌కర్నూల్ బస్సు యాత్రలో కేసీఆర్





హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్‌తోనే పంచాయితీ పడిందని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఎక్కడైనా పాలోళ్లకు పంచాయితీ పడితే గట్టిగా నిలబడేందుకు ఒక పంజును ఏర్పాటు చేసుకుంటారని, ఇప్పుడు తెలంగాణ ప్రజలకు.. కాంగ్రెస్‌కు జరిగే పంచాయితీలో మీ పంజుగా కేసీఆర్ కొట్లాడతాడని అభయమిచ్చారు. అందుకు తగిన ఎంపీల బలాన్ని ఓటు ద్వారా తనకు ఇస్తే అసమర్థ కాంగ్రెస్‌కు కార్రుకాల్చి వాతపెడతానని, హామీలన్నీ నెరవేర్చేలా వారి మెడలు వంచుతానని చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలోని ఉయ్యాలవాడలో రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడారు. నేడు బీఆర్ఎస్ ఆవిర్భవించిన గొప్ప రోజు అని, తెలంగాణ రాష్ట్రానికి శంకుస్థాపన జరిగిన రోజు అని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోతే తప్ప బాగుపడదనే ఉద్దేశంతో సరిగ్గా 23 ఏండ్ల క్రితం పిడికెడు మందితో, గుండె ధైర్యంతో, ఉ క్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించిన రో జని పేర్కొన్నారు. ఉద్యమంలో భాగంగా అనేకసార్లు నాగర్‌కర్నూలు వచ్చినట్టు గుర్తుచేసుకున్నారు. 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వ చ్చుడో' ఏదో ఒకటి తేల్చాలని ఆమరణ దీక్షకు పోతే తనను ఖమ్మం జైలులో వేశారని పేర్కొన్నారు.

తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. ఆ గౌరవం ఎప్పటికీ పాలమూరుకే ఉంటుందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణలో పదేండ్లపాటు కోడి తన పిల్లలను సాదుకున్నట్టుగా సాదుకున్నట్టు తెలిపారు. 50 ఏండ్ల కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పాలనలో పాత మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా రాలేదని, తాను ఐదు కాలేజీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒక్క ఏడాదిలోనే కరెంటును బాగుచేసి, 24 గంటల కరెంటు ఇచ్చామని కేసీఆర్ తెలిపారు. ఇప్పుడు తరచూ కరెంటు పోతున్నదని, రాత్రి బావులకాడికి పోవుడు, తేళ్లు, పాములు కుట్టు డు మళ్లీ మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 225 మంది రైతులు చనిపోయారని, కొందరు ఆత్మహత్య చేసుకుంటే, మరికొందరు కరెంటు షాక్‌తో, ఇం కొందరు పొలం వద్ద పాముకాటుకు గురై చనిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు 24 గంటల కరెంటు ఇస్తున్నట్టు చెప్తున్నారని మండిపడ్డారు.

'రైతుబంధు అందరికీ వచ్చిందా?' అని ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రశ్నించారు. దీనికి వారు రాలేదని చెప్పడంతో 'అయ్యా ముఖ్యమంత్రీ.. ఇదీ ప్రజల భాష' అని చెప్పారు. తాను ప్రజల మధ్యన నిల్చొని మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్లకు రూ. 2,500 వచ్చాయా? రూ. 2 లక్షల రుణమాఫీ అయిందా? కల్యాణలక్ష్మి తులం బంగారం వచ్చిందా? ఆడపిల్లలకు స్కూటీలు వచ్చాయా? వరికి రూ. 500బోనస్ వచ్చిందా? అని ప్రజలను ప్రశ్నించగా, వారు 'రాలేదు రాలేదు' అని సమాధానం ఇచ్చారు.

తమ పాలనలో మిషన్ భగీరథ పథకం పెట్టి ప్రతి ఇంటికీ నీళ్లు ఇచ్చి, మున్సిపాలిటీల్లో రూపాయికే కనెక్షన్ ఇచ్చి, ప్రతి పేదవాడి ఇంట్లో నల్లా ఫ్రీగా పెట్టి తాగునీటిని సరఫరా చేశామని కేసీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు బోర్లు, నీళ్ల ట్యాంకర్లు ఎందుకొస్తున్నాయని ప్రశ్నించారు.

రైతుబంధును 5 ఎకరాల వరకే ఇస్తామని అంటున్నారని, మరి ఆరెకరాల రైతులు, 9-10 ఎకరాలున్న రైతులు ఏం పాపం చేశారని కేసీఆర్ ప్రశ్నించారు. 10-15 ఎకరాల రైతులకన్నా ఇవ్వాలి కదా.. అని కేసీఆర్ అనగానే 'ఇవ్వాలి.. ఇవ్వాలి' అని జనం నినాదాలు చేశారు. రైతుబంధు ఇస్తే వాళ్ల అయ్య జాగీరేమన్నా పోతుందా? అని నిలదీశారు. ప్రజల సొమ్మును వారికే ఖర్చు చేయాలని వివరించారు. ప్రభుత్వాల సహకారం లేకుండా వ్యవసాయం జరగదనే దేశంలో ఎన్నడూ లేని విధంగా రైతుబంధును సృష్టించినట్టు తెలిపారు. తమ హయాంలో రైతుబంధు డబ్బు లు ఠంచన్‌గా పడేవని, ఎక్కడున్నా సెల్‌ఫోన్లు టింగుటింగుమని మోగేవని చెప్పారు.

'ఈ దేశం, రాష్ట్రం యువకులది. మీరు ఆలోచన చేయాలి. ఒక గాడ్పులో కొట్టుకొని పోవద్దు. ఈ రాష్ట్రం శాశ్వతం. మీ భవిష్యత్తు శాశ్వతం. మన బతుకులు నిలవాలంటే బీఆర్ఎస్ గెలువాలి' అని కేసీఆర్ పిలుపునిచ్చారు. 'యువకులు ఆలోచించాలి. ఉన్మాదంలో పడిపోవద్దు. నరేంద్రమోదీ గాయి గత్తర కావా లో? మన బతుకులు కావాలో? మన పంట లు కావాలో? మన పొలాలు బాగుండాలో? మీరే ఆలోచన చేయండి. ఊరికే నినాదం చెప్పడం కాదు. మీ గ్రామాల్లో చర్చ పెట్టండి' అని యువకులకు, బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'మన కోసం తండ్లాడే బీఆర్ఎస్‌ను కాపాడదామా? మన బతుకుల్ని ఆగం చేసేవారిని కాపాడదామా? అని చర్చ పెట్టాలి. ఈ మాటలు చెప్పి గ్రామ గ్రామాన ప్రతి చెల్లికి, తల్లికి దండం పెట్టి ఓటు అడగండి. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మన హక్కులను కాపాడుకుందాం. అన్ని సాధించుకుందాం' అని కేసీఆర్ ఆకాంక్షించారు.

తెలంగాణ సెక్యులర్ రాష్ట్రమని, తాము అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. ఇమాములను ఆదుకున్నామని తెలిపారు.ముస్లిం బిడ్డల కోసం ప్రత్యేకంగా గురుకులాలు పెట్టామని, మహిళలకు

మిగతా 2లో

# భగభగమంటున్న భానుడు.

## మరో ఐదురోజు తీవ్ర వడగాడ్పులు



హైదరాబాద్:భానుడు భగభగ మండుతున్నాడు.రోజురోజుకు భానుడి తీవ్రత ఎక్కువవుతుంది. వడగాల్పులతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఎండలు దంచికొడుతుండడంతో భయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఈ క్రమంలో మరో పిడుగులాంటి వార్తను అందించింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. మరో ఐదు రోజులు తీవ్ర వడగాడ్పులు ఉంటాయని తెలిపింది.

మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, వనపర్తి, జోగులాంబ గద్వాల తదితర జిల్లాల్లో తీవ్ర వడగాడ్పులు వీచడంతో ఈ సీజన్‌లోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 సెల్సియస్ డిగ్రీలకుపైగా నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అత్యధికంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 45.6, నల్లగొండ జిల్లా నిడమనూర్, పెద్దపల్లి జిల్లా మంథనిలో 45.2, యాదాద్రి భువనగిరి జిల్లా మర్యాల, కరీంనగర్ జిల్లా వీణవంక, జగిత్యాల జిల్లా వెల్లటూర్, కాల్వాయి, నల్లగొండ జిల్లా మాడ్గులపల్లిలో 45.1, నల్లగొండ జిల్లా మాటూర్‌లో 45, కానాయిపల్లిలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వివరించింది.జిల్లాలవారీగా భద్రాద్రి కొత్తగూడెంలో 43.5, నిజామాబాద్‌లో 43.4, నల్లగొండ, ఖమ్మం, రామగుండంలో 43, మహబూబ్‌నగర్, మెదక్‌లో 42.5, ఆదిలాబాద్‌లో 42.3, హనుమకొండలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు తెలిపింది. రానున్న ఐదు రోజులు పలు జిల్లాల్లో వడగాడ్పులు వీస్తాయని, ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇండ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరించింది. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాడ్పులు వీస్తాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదివారం నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాడ్పులు వీస్తాయంటూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 30న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాడ్పులు వీస్తాయని పేర్కొన్నది.

ఇదే సమయంలో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నట్టు తెలిపింది. 28న కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అకడకడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేరొంది. 29న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. 30న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మలాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వివరించింది.

# కాంగ్రెస్ -సీపీఎం మధ్య కుదిరిన దోస్తీ..

## ఆ నియోజకవర్గం మినహా అన్నిచోట్ల మద్దతు!



హైదరాబాద్:తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాలపై సీపీఎం నేతలతో చర్చించామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వీరయ్యతోపాటు పలువురు కీలక నేతలు సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా.. పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతుపై చర్చించారు. భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని సీపీఎం నేతలను కోరినట్లు చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల పొత్తుపై తెలంగాణ కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకు కామ్రేడ్స్ సిద్ధమయ్యారు. ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ, సీపీఎంను టీ.కాంగ్రెస్ నేతలు మద్దతు కోరారు తెలంగాణలో బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్‌తో కలిసి నడుస్తామని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. అయితే.. ఒక పార్లమెంట్ స్థానంలో మాత్రం షరతులు వర్తిస్తాయంటున్నారు సీపీఎం నేతలు.తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాలపై సీపీఎం నేతలతో చర్చించామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వీరయ్యతోపాటు పలువురు కీలక నేతలు సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా.. పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతుపై చర్చించారు. భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని సీపీఎం నేతలను కోరినట్లు చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎన్నికల్లో మద్దతుకు బదులుగా సీపీఎం నేతల ముందు కొన్ని రాజకీయ ప్రతిపాదనలు పెట్టామన్నారు.సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో కీలక రాజకీయ అంశాలపై చర్చించామన్నారు తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. భువనగిరి పార్లమెంట్ స్థానంలో మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ కోరగా.. దానికి తాము అంగీకరించలేదని చెప్పారు. భువనగిరి సీటు విషయంలో సందిగ్ధం ఉన్నప్పటికీ.. మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు కొనసాగుతుందని ప్రకటించారు తమ్మినేని వీరభద్రం.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేక స్ట్రాటజీలతో ముందుకెళ్లి తెలంగాణ కాంగ్రెస్ సక్సెస్ అయ్యింది. ఇప్పుడు అవే స్ట్రాటజీలను పార్లమెంట్ ఎన్నికల్లోనూ అమలు చేయబోతోంది. దానిలో భాగంగా.. సీపీఐ, సీపీఎంతో పొత్తు చర్చలు జరిపింది

# తెలంగాణ జెండా ఎత్తిన్నాడు కేసీఆర్ వెంట పిడికెడు మంది లేరు

24వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న బీఆర్ఎస్

ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి

నిలబడ్డ నేత కేసీఆర్ అన్న హరీశ్

మరోసారి ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్

సిద్ధమయిందని వ్యాఖ్య



హైదరాబాద్:బీఆర్ఎస్ పార్టీ నేడు 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. మరోవైపు ఎక్స్ వేదికగా హరీశ్ రావు స్పందిస్తూ... తెలంగాణ జెండా ఎత్తిన రోజున కేసీఆర్

మిగతా 2లో

# 6 గ్యారెంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటా.. బండి సంజయ్

-డేట్, టైం, వేదిక మీరే నిర్ణయించండి

నిరూపించకపోతే కాంగ్రెస్ అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకోవాలి

- అసలు శ్రీరాముడంటే మీకెందుకంత కసి

..కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విరుచుకుపడ్డ బండి సంజయ్



హైదరాబాద్:ఆరు గ్యారెంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటానని కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సభలు చేశారు. శనివారం కరీంనగర్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 6 గ్యారెంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు డ్రామాలాడుతు మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు. వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. గ్యారెంటీలు

మిగతా 2లో

# మోదీకి నార్త్‌లోఎదురు గాలి -సౌత్‌లోనూ నమ్మని ప్రాంతీయ పార్టీలు



హైదరాబాద్: దేశ ప్రధాని నరేంద్ర మోదీకి నార్త్ ఇండియాలో ఎదురు గాలి వీస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తర భారత ప్రజలు మోదీ నాయకత్వాన్ని తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్ చేశారు.ప్రతి ఇంటికి నీళ్లు, బుల్లెట్ ట్రైన్లు, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి ఇళ్లు అని చాలా హామిలిచ్చిన మోదీ ఏ ఒక్కటి నేరవేర్చకుండా దేశ ప్రజలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణ పుట్టుకను అవమానించిన మోదీ.. రాష్ట్రంపై ఎన్నో సార్లు విషం చిమ్మారని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర పునర్విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణకు కావాలనే అన్యాయం చేసిన వ్యక్తి మోదీ అన్నారు. నిత్యావసర వస్తువులను

# కాంగ్రెస్ -సీపీఎం మధ్య కుదిరిన దోస్తీ..

సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. నాగర్‌కర్నూలు బరిలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చదువుకున్నవాడని, మంచి వ్యక్తని కితాబిచ్చారు. ముస్లిం సోదరులు సైతం ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

'ఆనాడు మీ అందరి అండదండలతో 15 ఏండ్లు అన్నం తిన్నమో, అటుకులు బుక్కినమో పోరాటం చేసినం. నేను కూడా దీక్ష చేపట్టి తెలంగాణ తెచ్చా' అని కేసీఆర్ చెప్పారు. అలాంటి వ్యక్తిని 'కేసీఆర్ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా. నీ పేగులు తీసి మెడలో వేసుకుంటా. నీ చెడ్డీ కూడా గుంజుకుంటా అని ముఖ్యమంత్రి అంటుండు. ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడే భాష. ఇది ధర్మమేనా? తెలంగాణ సాధించిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగ చేసిన వ్యక్తిని. రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు కొట్లాడి తెచ్చుకున్న వ్యక్తిని. నన్ను అలా అనొచ్చునా' అని నిలదీశారు. 'ఎవరికి కర్రుకాల్చి వాతపెట్టాలో, ఎవర్ని అందలం ఎక్కించాలో అనే శక్తి మీ దగ్గర ఉన్నది. దయచేసి బీఆర్ఎస్‌ను గెలిపించండి. నాకు శక్తి ఇవ్వండి. మళ్లీ మన గవర్నమెంటే వస్తుంది. అందులో అనుమానం అవసరం లేదు' అని కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు.

'నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అల్లాటప్పా వ్యక్తి కాదు. మంచిగా చదువుకున్న నాయకుడు. మాజీ ఐపీఎస్ అధికారి. నాగర్‌కర్నూలు చిత్రపటాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టే బాధ్యత కేసీఆర్‌ది అని ప్రవీణ్‌కుమార్ చెప్పారు. అలంపూర్‌లో పుట్టిన బిడ్డ. సొంతగడ్డకు సేవ చేయాలని మీ ముందుకు వచ్చాడు. మీరు బలాన్ని ఇస్తే ప్రవీణ్‌కుమార్‌తో సహా జిల్లా ముఖ్యనాయకులందరూ కలిసి ముఖ్యమంత్రి మెడలు వంచి అన్ని హామీలు అమలు చేయిస్తాం. ఆ శక్తిని, బలాన్ని మీరు అందించాలె. నేను ముఖ్యమంత్రి అయినంక ప్రవీణ్‌కుమార్‌ను పిలిచి గురుకులాలను బాగా నడుపుతున్నారని చెప్పి, ఇంకా బాగా నడపాలని చెప్పా. బడ్జెట్ పెంచుకొమని చెప్పా.గురుకులాను జూనియర్ కాలేజీలుగా చేయాలని చెప్పా. ఇప్పుడు తెలంగాణ గురుకులాలంటే అంతర్జాతీయ స్కూల్స్‌కు సమానం. అద్భుతమైన డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఐటీలు, ఐఐఎంలు, ఐపీఎస్‌లు, పైలట్లు, ఎవరెస్టు శిఖరాలు ఎక్కిన బిడ్డలను తయారు చేసిండు. ఆయనకొక కమిట్‌మెంట్ ఉంది. దేశాన్ని బాగు చేయాలని ఉంది. అట్టడుగు వర్గాలను పైకి తేవాలని, రైతులను కాపాడుకోవాలని, రాష్ట్రానికి మేలు చేయాలని ఉంది. ఆషామాషీ వ్యక్తి కాదు. ఇట్లాంటి వ్యక్తులు గెలిస్తే మనందరికీ మేలు జరుగుతుంది. ఇట్లాంటి వ్యక్తి మరోసారి దొరకరు. దయచేసి ఆలోచన చేయండి' తెలంగాణలో ఉన్న బీజేపీ అక్కరకు రాని చుట్టమని కేసీఆర్ అభివర్ణించారు. 'నరేంద్రమోదీ నూరు నినాదాలు చెప్పారు. 'భేటీ పడావో.. భేటీ బచావో' ఏడన్నా కనిపించిందా? 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'తో దేశం ఏమన్నా



బాగుపడిందా? ధరలు పెరిగినయ్, పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధర పెరిగింది. సామాన్యుడు బతికే పరిస్థితి లేదు' అని పేర్కొన్నారు. 'మేకిన్ ఇండియా' ఏడన్నా కనిపిందా? 'స్టార్టప్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' కనిపించిందా? వికసిత్ భారత్ వికసించిందా? దళితుల బతుకులు, పేదల బతుకులు మారినయా? బుల్లెట్ ట్రైన్‌లు వచ్చినయా? రైతుల ఆదాయం డబుల్ అయిందా? అమృత్‌కాల్ వచ్చిందా? మరి ఎందుకు వేయాలి వారికి ఓటు' అని ప్రశ్నించగా.. 'ఓటు వెయ్యం' అంటూ బదులిచ్చారు.ఏ రాష్ట్రంలో ఎన్ని జిల్లాలుంటే అన్ని జిల్లాలకు ఒక్కో నవోదయ పాఠశాల ఇవ్వాలన్న నిబంధన ఉన్నదని, వంద ఉత్తరాలు రాసినా, దండంపెట్టి అడిగినా మోదీ పట్టించుకోలేదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నాడు మోదీ ఇచ్చి ఉంటే నాగర్‌కర్నూలులో ఏర్పాటుచేసి ఉండేవారమని తెలిపారు. 150 మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు ఒక్కటీ ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నా పోతున్నా సీఎం, మంత్రులు అబద్ధాలు చెప్తున్నారు. శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి భోజనం చేస్తుంటే కరెంటు పోయింది. నన్ను ఇబ్బంది పెట్టేందుకే తీశారేమోనని ఆరా తీస్తే రోజుకు పదిసెర్లు కరెంటు పోతున్నదని చెప్పారు.తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌కు జరిగే పంచాయితీలో మీ పంజుగా ఎవరిని ఎన్నుకుంటారని ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ అడిగిన ప్రశ్నకు 'కేసీఆర్ కేసీఆర్' అంటూ పెద్ద ఎత్తున నినదించారు. 'తెలంగాణ ప్రజల తరఫున మీ పంజుగా నేను కొట్లాడాల్నా?' అన్న ప్రశ్నకు.. 'చేద్దాం.. చేద్దాం' పిడికిలెత్తి ముక్త కంఠంతో నినదించారు. 'మీ తరఫున ఈ దుర్మార్గపు కాంగ్రెస్ మెడలు వంచాలంటే నాకు మీ బలం ఇవ్వాలె. చదువుకున్న వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలవాలె' అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, తెలంగాణ సాధించిన వ్యక్తిని దూషించవచ్చా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా కేసీఆర్ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి వ్యక్తి మళ్లీ దొరకరన్నారు. గురుకులాలను అద్భుతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ఆర్ఎస్ అని ప్రశంసించారు. ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్నారని... కానీ రోజుకు పదిసార్లు కరెంట్ పోతుందని విమర్శించారు. ఈరోజు శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే రెండుసార్లు కరెంట్ పోయిందన్నారు.

# మోదీకి నార్త్‌లోఎదురు గాలి -సౌత్‌లోనూ నమ్మని ప్రాంతీయ పార్టీలు

రెట్టింపు కన్నా ఎక్కువ చేసిన పిరమైన ప్రధాని అని విమర్శించారు.నరేంద్ర మోదీని ఇప్పుడు ఉత్తర భారత ప్రజలు కూడా తిరస్కరిస్తున్నారని, తమిళనాడు నాడు సహా చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు మోదీని అడ్డుకుంటున్నాయని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో గెలవనియొద్దంటూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ బీజేపీకి సహకరించేందుకే చాలా చోట్ల డమ్మీ అభ్యర్థులను పెట్టారన్నారు. లోక్ సభ నియోజకవర్గాల్లోని చాలా చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఆయా నియోజకవర్గాలతో సంబంధమే లేదు. మల్కాజిగిరితో సంబంధమే లేని సునీత మహేందర్ రెడ్డిని పోటీలో నిలిపారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి బీజేపీకి సహకరిస్తున్నాడనే దానికి ఇదే ఉదాహరణ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని, ఆ రెండు పార్టీల కుట్రలను తిప్పి కొట్టి బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుస్తారన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. మల్లారెడ్డి తన రాజకీయం అనుభవంతోనే ఈటలపై అలాంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ఈటల రాజేందర్‌ను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయాలనేది మల్లారెడ్డి వ్యూహమన్నారు.ఈ విషయంలో మల్లారెడ్డి తన రాజకీయ అనుభవాన్ని చాటుకున్నారని కితాబునిచ్చారు. మల్కాజ్‌గిరిలో కచ్చితంగా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే అన్నారు. ఆ విషయం ఈటల రాజేందర్‌కు కూడా తెలుసునన్నారు. మల్లారెడ్డి అన్న మాట అంతరార్థం తెలియక కొంతమంది ఆగమవుతున్నారని ఎద్దేవా చేశారు.కొంతమంది నాయకులు స్వార్థం కోసం పార్టీని విడిచి వెళుతున్నారని విమర్శించారు.

కానీ వారితో కార్యకర్తలు వెళ్లరని తెలిపారు. బీఆర్ఎస్‌లోనే తనకు గౌరవం ఉండేదని... పార్టీ మారిన తర్వాత ఈటల రాజేందర్ చెప్పిన మాటను అందరూ గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ మారిన కేకే, రంజిత్ రెడ్డి పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసునన్నారు.కష్టకాలంలో పార్టీతో ఉన్నవాడే నాయకుడవుతాడన్నారు. పారిపోయిన వాళ్లు లీడర్లు ఎలా అవుతారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన నాయకులను ఓడించేందుకు ఎక్కువగా కష్టపడతామన్నారు. వారందరినీ కచ్చితంగా ఓడిస్తామని... పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ శిక్షణ కార్యక్రమాలతో పాటు పార్టీ నిర్మాణంపైన దృష్టి సారిస్తామన్నారు.రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్రలో కూడా పార్టీ విస్తరించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కానీ దురదృష్టవశాత్తు 2023 ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని పేర్కొన్నారు. కెసిఆర్ మీద నమ్మకం ఉంది.. కెసిఆర్‌ను తెలంగాణ కోరుకుంటుందని ఆయన వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కించపర్చినా మేం కుంగిపోమని కేటీఆర్ స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కెటిఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. 24 సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీకి తోడుగా ఉన్న తెలంగాణ ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు. తెలంగాణ కోసం అమరులైన అమరవీరులకు పాదాభి వందనాలు.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాది మందికి రుణపడి ఉంటామని తెలిపారు.

# 6 గ్యారెంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటా.. బండి సంజయ్

అమలు చేసినట్లు పచ్చి అబద్ధాలాడుతున్నారని, మీకు సవాల్ చేస్తున్నా.. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే తాను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా.. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమేనన్నారు. నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. కల్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇచ్చినట్లు, విద్యార్థినిలకు స్కూటీలు అందించినట్లు, రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15000 ఇచ్చినట్లు, ఇల్లు లేని వారికి స్థలం అందించడంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినట్లు, ఆసరా పింఛన్లను 4 వేలకు పెంచినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటానన్నారు. దమ్ముంటే ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు తన సవాల్ ను స్వీకరించి అమరవీరుల స్తూపం వద్ద కానీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద కానీ డేట్, టైం ఫిక్స్ చేసి చెప్తే చర్చకు వస్తానన్నారు.దేశంలోని అన్ని మతాలు, వర్గాలను సమానంగా చూడాలన్నదే బీజేపీ విధానమని, కానీ బీజేపీ ఏది మాట్లాడినా మతతత్వమని ముద్రవేసే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇతర మతస్తుల ముందు హిందూ మతాన్ని హేళన చేసేలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఓట్ల కోసం సనాతన ధర్మాన్ని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కించపరుస్తారా.. అసలు వీళ్లు హిందువులేనా అని అనుమానం వస్తుందన్నారు. మాట్లాడితే అయోధ్య అక్షింతలను కించపరుస్తున్నారు.. అసలు రాముడంటే ఎందుకంత కసి, రాముల వారి అక్షింతలను, ప్రసాదాన్ని కూడా కించపరుస్తున్నారన్నారు. ఒకాయన రేషన్ బియ్యం అంటారు.. నిన్న కేసీఆర్ అక్షింతలు పంచితే తీర్థ ప్రసాదాలు పంచితే కడుపు నిండుతదా అని మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

# తెలంగాణ జెండా ఎత్తిన్నాడు కేసీఆర్ వెంట పిడికెడు మంది లేరు: హరీశ్

వెంట పిడికెడు మంది కూడా లేరని... కానీ కేసీఆర్ ఎత్తిన పిడికిలికి మూడున్నర కోట్ల పిడికిల్లు జతయ్యాయని చెప్పారు. "గులాబీ జెండాకు 24 ఏళ్ళు. భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం, ఉద్ధృతమై, ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసింది. తెలంగాణ జెండా ఎత్తిన రోజు కేసీఆర్ వెంట పిడికెడు మంది లేరు. ఊరూవాడను ఏకం చేసిండు. పల్లె గల్లీ తిరుగుతూ ప్రజల మనసులు గెలిచిండు. తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేసి ప్రజలను చైతన్యపరిచిండు. అంగబలం, అర్థబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డాడు. తెలంగాణ వాదాన్ని అణచివేయజూసిన ప్రతిసారి, ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసిండు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చబెట్టి విజయాలు సాధించిండు. తెలంగాణ వాదాన్ని గెలిపించిండు. జల దృశ్యం నుండి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో అణచివేతలు, ఎన్నో అవమానాలు. 23 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ గారు ఎన్నడూ ఎత్తిన జెండాను దించలేదు. పట్టిన పట్టును విడవలేదు. 'ఈ బక్క మనిషితో అయితదా అన్నరు. ఈ జెండా ఉండేదా పోయేదా అన్నారు'. కానీ ఈ గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టింది. త్యాగాల పునాదుల మీద పుట్టిన పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధన గమ్యాన్ని ముద్దాడి, పదేళ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించింది. ఈ ఘనత ముమ్మాటికి గులాబీ జెండాదే. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి. ఆత్మగౌరవం దెబ్బ తిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచింది. కాంగ్రెస్ పాలనలో రైతులు, అన్నివర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ గొంతెత్తి నినదించింది. ప్రజల పక్షాన పోరాటం చేసింది. ఇప్పుడు మరోసారి ప్రజల పక్షాన ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ సంసిద్ధమైంది" అని హరీశ్ ట్వీట్ చేశారు.

# జపాన్ లో 6.9 తీవ్రతతో భూకంపం

టోక్యో: జపాన్ లోని బోనిన్ దీవులు లేక ఓగసవారా దీవులలో శనివారం 6.9 తీవ్రతతో భూకంపం కుదిపేసింది. ఈ విషయాన్ని ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. భూకంపం సాయంత్రం 5.36 గంటలకు (08.36 గ్రీన్విచ్ మీన్ టైమ్)కు సంభవించిందని, ఇది 540 కిమీ. లోతుతో, 7 సీస్మిక్ ఇంటెన్సిటీ స్కేల్ లో 3గా నమోదయిందని జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది. టోక్యోకు దక్షిణాన 875 కిమీ. దూరంలో పశ్చిమ కోస్తాలో భూకంపన కేంద్రబిందువు నమోదయింది. దీనివల్ల టోక్యోలో బలహీన కంపనాలు వచ్చాయి. ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ కాలేదు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



# అమెరికాలో నల్ల జాతీయుడి అరెస్టు సందర్భంగా పోలీసుల దురాగతం

**అతన్ని నేలపై బోర్లా పడేసి మెడను మోకాలితో అదిమిపట్టిన ఓ పోలీసు**

**'ఊపిరాడట్లేదు.. కాపాడండి' అని మొత్తుకున్నా కనికరించని వైనం**

**నువ్వు బాగానే ఉన్నావంటూ వ్యాఖ్య..**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతని మృతి**

**2020లో జరిగిన జార్జి ఫ్లాయిడ్ తరహా ఉదంతం ఒహాయోలో పునరావృతం**




అమెరికాలో 2020లో పోలీసుల జాత్యహంకారానికి బలైన జార్జి ఫ్లాయిడ్ తరహా ఘటన పునరావృతమైంది. ఒహాయో రాష్ట్రంలో ఓ నల్ల జాతీయుడి అరెస్టు సందర్భంగా పోలీసులు సాగించిన దురాగతం బయటపడింది. కాంటన్ పోలీస్ డిపార్ట్ మెంట్ విడుదల చేసిన పోలీసుల బాడీ కెమెరా వీడియో ఇందుకు సాక్ష్యంగా నిలిచింది. ఈ నెల 18న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ కారు ప్రమాద ప్రాంతం నుంచి పరారైన కేసులో అనుమానితుడైన 53 ఏళ్ల ఫ్రాంక్ టైసన్ అరెస్టుకు సంబంధించిన దృశ్యం ఆ వీడియోలో రికార్డయింది. ఓ బార్ లో ఉన్న అనుమానితుడిని ఒహాయో పోలీసులు అరెస్టు చేసేందుకు వచ్చిన సమయంలో వారి మధ్య తొలుత కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం టైసన్ ను పోలీసులు బలప్రయోగంతో కింద పడేశారు. బోర్లా పడిన అతని చేతులను వెనక్కి విరిచి ఒక పోలీసు అధికారి బేడీలు వేస్తుండగా మరో పోలీసు అధికారి అతని మెడను తన మోకాలితో గట్టిగా అదిమి పట్టాడు. తనకు ఊపిరి ఆడట్లేదని, కాపాడాలని టైసన్ పలుమార్లు మొత్తుకున్నా వారు పట్టించుకోలేదు. మెడను అదిమిపట్టిన పోలీసు అధికారి 'నువ్వు బాగానే ఉన్నావు' అంటూ వ్యాఖ్యానించాడు. 'బార్ లో జరిగే గొడవలో భాగం కావాలని నేనెప్పుడూ అనుకొనే వాడిని' అంటూ సహచరులతో ఆ అధికారి పేర్కొనడం ఆ ఫుటేజీలో వినిపించింది. చేతులకు బేడీలు వేసిన తర్వాత కూడా నేలపై పడి ఉన్న టైసన్ సాయం కోసం అర్థించాడు. కొన్ని నిమిషాల తర్వాత అతనిలో చలనం లేదని గమనించిన పోలీసులు వెంటనే సీపీఆర్ చేశారు. అప్పటికీ అతనిలో కదలికలు లేకపోవడంతో పారామెడిక్స్ కు సమాచారం అందించారు. దీంతో అత్యవసర వైద్య సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని టైసన్ ను స్థానికంగా ఉండే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను మరణించాడు.టైసన్ మృతికి కారణమైన పోలీసులను బ్యూ స్కోనేజ్, కామ్ డెన్ బర్క్ గా పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ కేసును ఒహాయా క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తుండటంతో వారిని సెలవులో ఇంటికి పంపారు.టైసన్ మృతి 2020లో చోటుచేసుకున్న జార్జి ఫ్లాయిడ్ మృతిని గుర్తుచేసింది. ఫ్లాయిడ్ ను అరెస్టు చేసే సమయంలో మిన్నెపోలిస్ రాష్ట్ర పోలీసులు అతని గొంతుపై మోకాళ్లు అదిమిపెట్టడం, ఊపిరాడట్లేదని చెప్పినా పట్టించుకోకపోవడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. ఆ ఘటనకు బాధ్యులైన పోలీసులను కఠినంగా శిక్షించాలంటూ అమెరికా వ్యాప్తంగా నల్ల జాతీయులు రోడ్డెక్కారు. పోలీసులతో ఘర్షణలకు దిగారు. ఆఫ్రికా దేశాలతోపాటు ప్రపంచ దేశాల్లోనూ నిరసనలు జరిగాయి.

## పోక్సో కేసులపై ఒరిస్సా హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

**సగం కేసులు కక్షసాధింపు లక్ష్యంతోనే పెడుతున్నారన్న కోర్టు**

**చార్జిషీట్ నమోదయ్యాక కక్షిదారులు పెళ్లి చేసుకుంటున్నారని వెల్లడి**

**కేసు కొట్టేయాలని న్యాయస్థానం ముందుకు వస్తున్నారని వివరణ**

లైంగిక వేధింపుల నుంచి చిన్న పిల్లలను కాపాడే ఉద్దేశంతో తీసుకొచ్చిన చట్టం ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ (పోక్సో). 2012 లో తీసుకొచ్చిన ఈ చట్టం దుర్వినియోగానికి గురవుతోందంటూ ఒరిస్సా హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ చట్టం కింద పెడుతున్న కేసుల్లో సగం వరకూ ప్రతీకార, కక్ష సాధింపు చర్యలో భాగమేనని వ్యాఖ్యానించింది. వాస్తవానికి ఈ చట్టం కింద కేసు నమోదైతే నిందితులకు బెయిల్ కూడా ఇవ్వకుండా నిబంధనలు అడ్డుకుంటాయని చెప్పింది. నేరం రుజువైతే కఠిన శిక్ష పడుతుందని తెలిపింది. లైంగిక వేధింపుల నుంచి మైనర్లను రక్షించడమే దీని వెనకున్న ప్రధాన ఉద్దేశమని వివరించింది. అదే సమయంలో మైనర్ల మధ్య ఏర్పడే రొమాంటిక్ రిలేషన్ షిప్ ను అడ్డుకుని, వారిని విడదీయడం ఈ చట్టం ఉద్దేశం కాదని స్పష్టం చేసింది.

ఇటీవల నమోదైన పోక్సో కేసులను విచారిస్తూ.. దాదాపు సగం కేసులలో తప్పుడు ఆరోపణలు, కక్ష సాధింపు కోసం పెట్టిన కేసులేనని ఒరిస్సా హైకోర్టు వ్యాఖ్యానించింది. మైనర్ల ప్రేమను, వారి సాన్నిహిత్యాన్ని సహించలేక పేరెంట్స్ ఈ కేసులు పెడుతున్నారని జస్టిస్ సిబో శంకర్ మిశ్రా పేర్కొన్నారు. బాధితుల మైనారిటీ తీరగానే వారు వివాహం చేసుకుని కోర్టును ఆశ్రయిస్తున్నారని, తమపై నమోదైన పోక్సో కేసును కొట్టేయాలంటూ అర్థిస్తున్నారని చెప్పారు. తాజాగా విచారిస్తున్న నాలుగు కేసులను కొట్టివేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఐదు కేసుల్లోనూ నాలుగు కేసులు వివాహ బంధంతోనే ముగిశాయని చెప్పారు.

# తొలి పలుకు

**అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్టస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.**

**ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.**



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## అంగన్వాడి కేంద్రం 2 లో ఫ్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే




**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్27:**ఎల్లంపేట అంగన్వాడి 2వ సెంటర్ బూర్గుల నవనీత ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్(ఈసిసిఈ)ను నిర్వహించడం జరిగింది.చిన్నారులకు గుడ్లు,పాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూర్గుల నవనీత,అంగన్వాడి హెల్పర్ స్వరూప,గర్భిణీలు,బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్27:**చెన్నారావుపేట మండలకేంద్రంలోనిలింగపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ సోదరుడు సునీల్-అఖిల ల రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ లు నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో పులి అనీల్ కుమార్ పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పెండెం రామ నంద్ జిల్లా కాంగ్రెస్ అధికారప్రతినిధినియోజకవర్గ కన్వీనర్ తక్కల పెల్లి రవీందర్ రావు మార్కెట్ కమిట్ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నర్సంపేట మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, లింగపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇతర పార్టీల నుంచిపలువురి ని బిజెపి లో కి ఆహ్వానించిన

### -డా.రాణా ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్27:**మండలం లోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన మంద కార్తీక్ తో పాటు పలువురిని భారతీయ జనత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారతీయ జనత పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణాప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు జూలూరి వెంకటేశ్వర్లు,వెల్దొండి మార్కండేయ నర్సంపేట నియోజకవర్గ బీ జే వై ఎం ఇంచార్జ్ కొంకిస విఘ్నేష్ నర్సంపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సప్తగిరి,ఎర్ర రాజు కొమ్మ కుమార్ మరియుతదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద మమ్మరంగా వాహనాలు తనిఖీ




**తొలి అక్షరం/పినపాక, ఏప్రిల్ 27:**పార్లమెంటు ఎన్నికల నేపధ్యంలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులోని ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద సిఆర్పిఎఫ్ డి.ఎస్పీ వృశాలి,పోలీసు సిబ్బంది మమ్మరంగా వాహనాలను శనివారం తనిఖీ నిర్వహించారు. మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారి పై రాక పోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణంగా అణువు అణువున తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ వాహన తనిఖీలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవయ్య,ఎస్.ఎస్.టీం ఆధికారి కోమరం లక్ష్మణరావు, పోలీసు సిబ్బంది, మల్సూరు, లక్ష్మినారయణ,రవి, సిబ్బంది పాల్గొన్నారు.

### మాజీ ఎంపీపీ అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సంపని చంద్రశేఖర్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్27:** తిరుమలాయపాలెం మండల మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ తల్లి ప్రమీల రిటైర్డ్ టీచర్ ఇటీవల కన్నుమూశారు వారి నివాసానికి మాజీ మంత్రివర్యులు సంబాని చంద్రశేఖర్ శనివారం కొప్పుల అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమీల టీచర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యుల ఓదార్చి మనోధర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు %ద% మండల జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి .గోళ్ళ లింగయ్య.సుదర్శన్. షేక్.కరీం.మాజీ సర్పంచులు గడ్డి కొప్పుల రాజు.నల్లబెల్లి లింగయ్య.సమ్మయ్య తదితరులు ఉన్నారు

## క్రీడలతో జాతీయ స్థాయిలో జయపురం గ్రామానికి పేరు ప్రఖ్యాతులు -ఎస్సై గండ్రాతి సతీష్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్27:**క్రీడల వల్లే జయపురం గ్రామానికి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు వస్తున్నాయని నర్సింహులపేట ఎస్ఐ గండ్రాతి సతీష్ అన్నారు.శనివారం మండలంలోని జయపురం గ్రామంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వంగాల ప్రవీణ్ కుమార్,గ్రామస్థుల ఆర్థిక సహకారంతో వేసవి వాలీబాల్,టేబుల్ టెన్నిస్ క్రీడల శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామంలోని విద్యార్థినీలను వెలికి తీసి వాలీబాల్,వివిధ క్రీడల్లో జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాతున్న విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు నెలకుర్తి వీరారెడ్డిని మరియు క్రీడలను ప్రోత్సహిస్తున్న దాతలు కీర్తిశేషులు



వంగాల సుదర్శన్ రెడ్డి,వంగాల రాంచంద్రారెడ్డిని ఆయన అభినందించారు.విద్యార్థులు వేసవి సెలవులను ప్రణాళిక ప్రకారం తమకు నచ్చిన క్రీడల్లో నేర్పరులుగా తయారయేందుకు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతలను వెలికితీసేందుకు కృషి చేయాలన్నారు.క్రీడల పట్ల ఆసక్తి కలిగిన వారిని ఆ దిశలో ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు.క్రీడలతో మానసిక,శారీరక ఉల్లాసం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వంగాల మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రాగిణి,నెలకుర్తి సత్తిరెడ్డి,నెలకుర్తి అశోక్ రెడ్డి,ఉప సర్పంచ్,ఎస్ఎంసి చైర్మన్ రావుల శ్రీను,వార్డ్ మెంబర్స్,వ్యాయామ ఉపాధ్యాయులు రఘోత్తమ్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి,శ్రీరామ్ సిటీ ఫైనాన్స్ జిఎం శ్రీనివాస్ రెడ్డి,రివిజనల్ మేనేజర్ ఇమామ్ పాషా, లింగారెడ్డి,పోశాల శ్రీనివాస్, మందుల రామ్మూర్తి,వీరబోయిన సురేష్,రాసమల్ల విజయ్, రాసమల్ల యాకన్న గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు ప్రమాదంవల్ల కాలి బూడిదైన మొక్కజొన్న పంట

### -రైతును ఆదుకోవాలని ప్రభుత్వంను డిమాండ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**తొలి అక్షరం/సాంబ రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్27:** మండల కేంద్రంలోనిఅలంకానిపేట గ్రామమం లో భావులకు వెల్లె 3 పేస్ లైన్ జంపర్ కట్అయ్యి మరొక వైర్ మీద పడడంతో మంటలు వచ్చి కరెంటు సర్క్యూట్ వల్ల చెలరేగిన మంటలతో దానం ఉప్పలయ్య అనే రైతు ఎకరం మొక్కజొన్న.పంట కాలి బూడిద అయిందికష్టపడి వ్యవసాయం చేసి చేతికి వచ్చిన పంట అగ్గి పాలు కావడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు కరెంట్ డిపార్ట్మెంట్ వారి నిర్లక్ష్యం



వలన రైతు నష్టానికి గురికావాల్సి వచ్చినది కావున కరెంట్ డిపార్ట్మెంట్ నుండి నష్టపోయిన రైతుకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిదంగా ప్రభుత్వం వారు కూడా నష్టపోయిన రైతుకు లక్ష యాభై వేలరూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతు ను ఆదుకోవాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాదాసు రవి డిమాండ్ చేశారు నష్టపోయిన రైతును వెంటనే ఆదుకోవాల ని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసు రవి తో పాటు మంగిశెట్టి కొమ్మాలు చీకటి ఉపేందర్ చీకటి రాజు మంగిశెట్టి కృష్ణమూర్తి జరిగిన సంఘటన ను చూసి బాధపడుతున్న రైతు దానం ఉప్పలయ్య ని ఓదార్చడం జరిగినది.

## ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజల సమస్యలు తీర్చడానికే తాగునీటి సమస్య ఉంటే వెంటనే స్పందించాలి

### -ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ

**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్ 27:**ప్రస్తుతం వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని , అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణతో కలిసి పినపాక మండలం జగ్గారం, వెంకటరావుపేట, పాండురంగాపురం, దుగినేపల్లి, ఈ. బయ్యారం గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు. గ్రామస్తుల నుండి తాగునీటి సమస్య వస్తుందని ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించాలని సెక్రటరీలకు సూచించారు. దుగినేపల్లి బ్రిడ్జి గుంపు ప్రాంతంలో, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో తాగునీటి



సమస్య ఉందని గ్రామస్తులు తెలపగానే వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి వెళ్లారు. సమస్య ఉందని తెలిపిన స్పందించని గ్రామపంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంతంలో ప్రజలతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కచ్చితంగా తాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. పాండురంగాపురం గ్రామపంచాయతీలో వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించారు. జగ్గారం, ఈ బయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి, రాయి గూడెం గ్రామాలలో రెండు రోజుల్లో తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజలకు పని చేయడానికి, ప్రజా సమస్యలు తీర్చడానికే అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే నేరుగా సెక్రటరీలకు గాని తనకు గాని తెలపాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 23 గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య లేకుండా చూస్తున్నామని తెలియజేశారు. ఆఫీసులో కూర్చుని పని చేసే అధికారిని చూసాము కానీ స్వయంగా రోడ్లపై తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చే అధికారిని చూస్తున్నామంటూ ప్రజలు ఎం పి ఓ ను కొనియాడు తున్నారు . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు జైపాల్ రెడ్డి, చంద్రకుమార్, అనూష, నాగిని, గ్రామస్తులు ఈశ్వర్, బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలనలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు

### -బలరాం గెలుపుకు నర్సంపేట నుంచి అధిక మెజారిటీ

### -పంద్రాగస్టు లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం

### -దొంతి మాధవ రెడ్డి ఎమ్మెల్యే

**తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),ఏప్రిల్27:**ఖానాపురం మండలంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తో పాటు ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొనడం జరిగింది అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ...



గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని ఈ ప్రాంతంలోమోడల్ స్కూల్స్,నేషనల్ హైవే 365 తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం లో నే పేదలకు100 రోజుల పని ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ కల్పించిందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఐదు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చదువుకున్న యువకులు లక్ష రూపాయల వేతనం ప్రతి పేద కుటుంబం లోని ఒక మహిళ కు సంవత్సరానికి లక్ష రూపాయలు స్వామినాథన్ సిఫారసు మేరకు ఎమ్మెస్ పి కి చట్టపరమైన హోదా కల్పిస్తామని ప్రతిరోజు 400 రూపాయలు కూలి ఇచ్చే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తామని దేశవ్యాప్తంగా జనగణన చేసి జనాభా ప్రాతిపదికన అభివృద్ధి సంక్షేమం రిజర్వేషన్లు కల్పిస్తామని అన్నారు పంద్రాగస్టులో రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి తీరుతామని నర్సంపేట నియోజకవర్గం నుంచి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీని అందించి కేంద్రంలో కీలక భూమిక పోషించే విధంగా గెలిపిస్తామని అన్నారు.

## కెసిఆర్ బస్ యాత్ర హన్మకొండ రోడ్ షో విజయవంతం చేయాలి

### -ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం

### -ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి

### ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్

**తొలి అక్షరం/పర్వతగిరి,ఏప్రిల్27:**నేడు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పర్వతగిరి మండలము ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగృహం లో మండల ముఖ్య నాయకుల ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆధ్వర్యంలో సమావేశమైనారు.నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమవీరుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ సాధన కోసం ఒకడు బయలు దేరి తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఏప్రిల్ 27,2001రోజున తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం టీఆర్ఎస్ పార్టీ స్థాపించి తెలంగాణ రాష్టాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభిరుద్ది కోసం.. పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లోను పార్టీ తెలంగాణ ప్రజలకోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని తెలిపారు.తెలంగాణ ఏర్పాటు తరువాత కెసిఆర్ ఆధ్వర్యంలో మన పర్వతగిరి గ్రామ వాస్తవ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ మంత్రివర్యులు ఆధ్వర్యంలో మండలంలో తండాలను గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్స్,ప్రతి తండాకు గ్రామీణ రోడ్డులు వేసుకున్నామని అన్నారు.కెసిఆర్ పాలనలో ఎండ కాలంలో మండలంలో చెరువులు మాత్తడులు దునికేవి, కాంగ్రెస్ పాలనలో



చెరువులలో నిరులేక పంటలు పండక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు అని అన్నారు.కెసిఆర్ మాజీ ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఆరూరి రమేష్ రెండు సార్లు ఎమ్మెల్యే గా వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు గెలిపించారాని బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి బిజెపిలో చేరారు అని అన్నారు.మండలంలో కొంత మంది బిఆర్ఎస్ పార్టీలో పదవులు పొందిన వారు పోయినంత మాత్రాన పార్టీకి నష్టం లేదన్నారు. రేవంత్ రెడ్డి మాయమాటలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు మొండి చేయి చూపించారు అని అన్నారు. అమలు గాని హామీలు చేసి ప్రజలను మోసం చేశారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి నేటికి 23సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 28న హనుమకొండలో సాయంత్రం 5గంటలకు రోడ్ షో కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది.ఈ రోడ్ షో కార్యక్రమంలో వరంగల్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొననున్నారు.కావున రేపు సాయంత్రం హనుమకొండ చౌరస్తాకి చేరుకొని రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి. మార్గం బిక్షపతి వర్ధన్నపేట జెడ్పిటిసి. చింతపట్ల మాలతి సోమేశ్వరరావు పర్వతగిరి సర్పంచ్. మేడిశెట్టి రాములు మాజీ జెడ్పిటిసి. ఎర్రబెల్లి రాజేశ్వరరావు వైస్ ఎంపీపీ. మాడుగుల రాజు ఎంపీటీసీ. మాజీ ఏఎంసి డైరెక్టర్ బోయిన్పల్లి యుగంధర్ రావు. చిన్నపాక శ్రీనివాస్ మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్. ఏర్పుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సోమవారం. కరిమిల్లా దుర్గారావు సీనియర్ నాయకులు. మాదాసి సుధాకర్ సీనియర్ నాయకులు. చింతల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు. వివిధ గ్రామాల ఎంపీటీసీలు. సర్పంచులు. గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారుబలరాం నాయక్ తో పాటు ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొనడం జరిగింది అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని ఈ ప్రాంతంలోమోడల్ స్కూల్స్,నేషనల్ హైవే 365 తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం లో నే పేదలకు100 రోజుల పని ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ కల్పించిందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఐదు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చదువుకున్న యువకులు లక్ష రూపాయల వేతనం ప్రతి పేద కుటుంబం లోని ఒక మహిళ కు సంవత్సరానికి లక్ష రూపాయలు స్వామినాథన్ సిఫారసు మేరకు ఎమ్మెస్ పి కి చట్టపరమైన హోదా కల్పిస్తామని ప్రతిరోజు 400 రూపాయలు కూలి ఇచ్చే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తామని దేశవ్యాప్తంగా జనగణన చేసి జనాభా ప్రాతిపదికన అభివృద్ధి సంక్షేమం రిజర్వేషన్లు కల్పిస్తామని అన్నారు పంద్రాగస్టులో రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి తీరుతామని నర్సంపేట నియోజకవర్గం నుంచి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీని అందించి కేంద్రంలో కీలక భూమిక పోషించే విధంగా గెలిపిస్తామని అన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలను ఎంచుకోవాలి

### -ఇంటర్ పూర్తి అయిన విద్యార్థుల ఇంటికెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఆహ్వానిస్తున్న లెక్చలర్లు

### -అనుభవజ్ఞులైన అధ్యాపకులచె బోధన

### -ఉచితంగా దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్

**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్27:**మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు చేరాలని



డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత ఆదేశానుసారం లెక్చలర్లు ఇంటర్ పాసైన విద్యార్థుల తల్లితండ్రుల ఇంటికెళ్లి కరపత్రం అందజేసి ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఆహ్వానించారు.కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఉచితంగా దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి వెంకన్న,టి లక్ష్మ,ఎస్ కే యాకుబ్,

# గ్రామాలలో విచ్చలవిడిగా నడుపుతున్న బెల్టు షాపులను రద్దు చేయాలి

## -పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి

## ఆవుల మంగతాయి డిమాండ్




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్27:**ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గ్రామాలలో బెల్టు షాపులు నడుపుతున్నారని వీటివలన యువతి యువకులు తాగుడుకు బానిసలై మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ. ప్రగతిశీల మహిళా సంఘం. పి. ఓ .డబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి అన్నారు. శనివారం పిండిప్రోలు గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం పాలేరు డివిజన్ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పై విధంగా ఆమె అన్నారు. యువకులు విచ్చలవిడిగా తాగి నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో మద్యానికి తోడుగా డ్రగ్స్. గంజాయి. నాటు సారా తదితర మత్తు పానీయాలకు అలవాటు పడి అనేక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి బెల్ట్ షాపులను రద్దు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్టు షాపులను రద్దు చేస్తానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చేయట్లేదని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. వాగ్దానం చేశారు కానీ అమలకు ఎందుకు నోచుకోలేదు ప్రభుత్వం మద్యాన్ని కేవలం ఆదాయ వనరులు గానే చూస్తుందని జిల్లాలో హాస్పటల్లో. విద్యాలయాలు. లేని గ్రామాలు చాలా ఉన్నాయని అన్నారు. జిల్లాలో మంచినీరు లేని గ్రామాలు ఉన్నాయి కానీ బెల్ట్ షాపులు లేని గ్రామం లేవని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. మహిళలకు 2500 మా లక్ష్మి పథకం అమలు చేస్తానని మాటలు చెప్పి కోటలు దాటుతున్నాయని అన్నారు. తక్షణమే 12 వేల రూపాయల జీవనభృతి. 2500 రూపాయలను పథకాల నా అమలు చేయాలని మహిళల అకౌంట్లోకి మార్పిడి చేయాలని ఆమె అన్నారు. మద్యం మత్తులో తల్లి. చెల్లి. అక్క తేడా తెలియని పరిస్థితిలో యువత ఉంది దీనికి నిదర్శనం బెల్ట్ షాపులని వెంటనే రద్దు చేయాలని ఆమె అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ లో సీనియర్ నాయకురాలు. గౌడుగు ముత్తమ్మ. కుంభజడ భారతమ్మ. గౌని పద్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్27:**తిరుమలాయపాలెం మండలంలోని, పిండిప్రోలు దమ్మాయిగూడెం, పాతర్లపాడు, సుబ్లేడ్, బచ్చోడు, రాజారాం, బీరోలు, గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..దుకాణదారులు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నప్పుడు రైతులకు కచ్చితంగా ఒరిజినల్ రసీదును ఇవ్వాలని ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డు పై వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. బిల్ బుక్కులను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఎరువుల గోదాములకు వెళ్లి ఏ ఏ ఎరువులు ఎంత స్టాక్ లో ఉన్నాయని తనిఖీ చేశారు. దుకాణదారులు ఎరువులు, పురుగుమందులు,విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఏప్రిల్27:**నేడు బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు మాజీ శాసనసభ సభాపతి సిరికొండ మధుసూదన్ చారి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ 23 సంవత్సర కాలంలో పార్టీ ఎన్నో వడిదడుకులను చూసి కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కాపాడుకుంటానని రానున్న వరంగల్ ఎంపీ ఎలక్షన్లో అత్యధిక మెజార్టీ తొరూర్ మండలం నుంచి తీసుకురావడానికి కార్యకర్తలు పని చేయాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ సీనియర్ నాయకులు పోనుగోటి సోమేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్ రెడ్డి సెక్రటరీ కుర్ర శ్రీనివాస్ కర్నే నాగరాజు సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంగళపల్లి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కులమతాల మధ్య బిజెపి చిచ్చు పెడుతుంది

**-పదేళ్లుగా తెలంగాణ ప్రజలను పీడించిన టిఆర్ఎస్**

**-3 లక్షల మెజార్టీతో గెలుపు ఖాయం**

**-కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహుల పేట,ఏప్రిల్ 27:**దేశంలో భారతీయ జనతా పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే పద్ధతి అవలంబించుకుందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసిన ఘనత బిజెపి పార్టీదేనని వారు ఎద్దేవా చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఇచ్చిన హామీని మరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో ఇప్పటికి 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు. తెలంగాణలో రాజరిక పాలన చేసిన కేసీఆర్ అధికారం పోయిన తర్వాత బయటకు వచ్చి తిరుగుతున్నాడన్నారు. టిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు ఒకటే అన్నారు. పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయినటువంటి మహబూబాబాద్ జిల్లా ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలిపించి పార్లమెంటుకు పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు గెలిపించి సోనియా గాంధీ రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎంపీ బలరాం నాయక్ బహుమతిగా ఇద్దామన్నారు.

# ఉపాధి హామీ సమస్యలపై పరిష్కరించాలి

**-ఉపాధి హామీలు వసతులు కరువు**

**-ఉపాధి హామీ పనులలో అధికారులు నిర్లక్ష్యం**




**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్27:** అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం" పనుల సర్వే క్షేత్రస్థాయిలో చేయడం జరిగింది. నరసింహుల పేట మండలం బొజ్జన్నపేట, జయపురం గ్రామాల్లో వేరువేరుగా సంఘ ప్రతినిధి బృందం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ భారతంలో వ్యవసాయ సీజన్ల తర్వాత పనులు లేక అర్ధాకలతో ఉంటున్న వ్యవసాయ కూలీల కోసం ఈ పథకం ప్రారంభించబడింది. తరవాత వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈ ప్రభుత్వ రద్దుకు కుట్ర పన్నింది. ఈ పథకం నిధులను సుమారు 40శాతం తగ్గించి పూర్తిగా రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నది. దీనిని అడ్డుకునుటకు ఆందోళన పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పథకానికి ఇంకా నిధులను భారీగా పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. అలాగే ఈ పథకాన్ని 200 రోజులకు పెంచాలి. ఈ పథకాన్ని వ్యవసాయంగానికి కూడా వర్తింప చేయాలన్నారు. పని ప్రదేశంలో శాశ్వత ప్రాతిపదికన మెడికల్ కిట్టును అందుబాటులో అనుభవజ్ఞుల యుంచి అనుభవజ్ఞుని చేత ప్రాథమిక చికిత్స అందించాలన్నారు. కొలతలు లేకుండా రోజుకు ₹600 కూలీఇవ్వాలని అన్నారు. అలాగే కుటుంబంలో 18 సంవత్సరాల దాటిన వారు ఎంతమంది ఉన్నా అందరికీ జాబు కార్డులు ఇవ్వాలన్నారు. పనిలో ప్రమాదవశాత్తు గాయపడిన, అంగవైకల్యం చెందిన పది లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలన్నారు. దురదృష్టవశాత్తు పనిలో చనిపోతే 50 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలన్నారు. కూలీలు అకౌంట్లు మారిన వారికి ఇంతవరకు డబ్బులు రావడం లేదు. చేసిన పనికి చెల్లింపులు కూడా సరిగా చేయడం లేదన్నారు. కావున తక్షణమే అకౌంట్లో మారిన వారికి పెండింగ్ బిల్లులు చెల్లించాలి. వార వారం పెండింగ్ లేకుండా చెల్లించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నెల్లికుదురు నరసింహులపేట చిన్నగూడూరు సంయుక్త మండలాల కార్యదర్శి కామ్రేడ్ ఇనుగు అనిల్, పార్టీ సీనియర్ నాయకుడు పల్లెల పాపారావు, రామస్వామి, వెంకటయ్య, రాములు, నరసమ్మ, వీరమ్మ, శైలజ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# పల్లు పట్టిన మురలన్న..తట్టేతినబలరామన్న..

## -మేచరాజు పల్లి లో ఎన్నికల ప్రచారంలో కూలీల అవతారమెత్తిన నేతలు



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఎప్రిల్27:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పలుగుపట్టగా , కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి బలరాం నాయక్ తట్టమోసి కూలీల అవతారమెత్తారు.శనివారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మెచరాజులపల్లి గ్రామంలోఎన్నికలల ప్రచారంలోభాగంగా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే ఊరుకు పక్కనే ఉన్నటువంటి చెరువులో జరుగుతున్నటువంటి వంద రోజుల ఉపాధి హామీ పథకం పనిలోని కూలీలను కలుసుకొని అక్కడున్నటువంటి ప్రజలు కూలితో మమేకమై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.కూలీల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే తక్షణ పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో మెట్ట మొదటగా ఇదే గ్రామం నుండి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడంజరిగిందని, గుర్తు చేస్తూ ఏదైతే నమ్మకంతో నన్ను శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా భారీ ఆధిక్యంతో నన్ను గెలిపించారో ఇప్పుడు బలరాం నాయక్ ని మనస్ఫూర్తిగా దీవించి భారీ మెజార్టీ గ్రామం నుండి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏదైతే ఐదు పథకాలు ఉన్నాయో వాటి గురించి వివరిస్తూ మొదటగా ప్రతి సంవత్సరానికి గాను మహిళలకు లక్ష రూపాయలు అదేవిధంగ రోజుల కార్మికులకు ఒకపూటకు గాను వారికి 400 రూపాయల వేతనం కూడా ఇస్తున్నామన్నారు .అలాగే నిరుద్యోగ యువతకు కూడా వారి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుకై ఈ గ్రామంలో ఉన్న ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు ప్రతి ఇంటి తలుపును తట్టలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చిన విషయం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అలాగే ఆగస్టు 15 తారీకు లోపు రెండు లక్షల రుణమాఫీ విషయాని కూడా ప్రజల్లో తీసుకెళ్లాలని అక్కడ ఉన్నటువంటి నాయకులకు కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.

మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలను బ్రెస్ట్ పట్టిస్తూ కక్షపూరితమైన ఈ యొక్క మొండి వైఖరితో దేశ యువతను నడిరోడ్డుపై ఈడ్చినటువంటి బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి పోరింక బలరాం నాయక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యాదవరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు.పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్ యూత్ నాయకులు వరిపెల్లి పూర్ణచందర్.నాయకులు దేవేందర్ రావు ,పట్నంశెట్టి నాగరాజు,వివిధ గ్రామశాఖలఅద్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో టిపిసిసి సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్27:**మండల కేంద్రంలోని వెంకటాపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి, గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గం టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డ ఈ కార్యక్రమంలో నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు రావుల మైపాల్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ హత్య కొంగల బాబు గ్రామ నాయకులు బండారి అనిల్ బండారి సంతోష్ పొలబోయిన వెంకన్న నేల సుధాకర్ సుంకరి సత్యం సెటప్ బోయిన మధు జాటోద్ అఖిల్ పెద్దమ్మ మరియు గంగమ్మ గుడిల అధ్యక్షులు మోడీకి రమేష్ బోయిని ఏకాంబరం ఉపాధ్యక్షులు మల్లం మల్లయ్య గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై కుమారస్వామికి మిత్రుల పరామర్శ



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్27:**మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన కందునూరి జీడయ్య గౌడ్ ఇటీవల పరమపదించారు. కాగా ఆయన కుమారుడు ఎస్సై కందునూరి కుమారస్వామి తో కలిసి ఇనుగుర్తి హై స్కూల్ లో చదువుకున్న క్లాస్ మెంట్లు శనివారం ఇనుగుర్తి లోని కుమారస్వామి స్వగృహానికి వెళ్లి పరమపదించిన స్వర్గీయ జీడయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.మిత్రునికి ధైర్యవచనాలు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కందునూరి వెంకన్న గౌడ్, ఎక్సైజ్ ఓయ్ హెడ్ కానిస్టేబుల్ వద్దిరాజు పెద్ద వెంకన్న,సీనియర్ జర్నలిస్టు పంజాల వాసుదేవ గౌడ్, నాయిని మల్లయ్య యాదవ్,వద్దిరాజు చిన్న వెంకన్న, బైరు వెంకన్న గౌడ్,కొంతమంది శ్రీనివాస్, సామల వెంకటేశ్వర్లు,దేవులపల్లి యాకయ్య, గుజ్జునూరి వెంకన్న,తమ్మడపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.ం

# దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగాలంటే మళ్లీ మోదినే రావాలి

**బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్**



**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్27:**భారతదేశ అభివృద్ధి ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే సాధ్యపడుతుందని మహబూబా బాద్ జిల్లా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ అన్నారు. మరిపెడ మండలం గుండెపుడి గ్రామం లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బింగి రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిజెపికి ఓటు వేసి బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు . గుండెపుడి గ్రామం లో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణయ్య , మహేష్, సరిత, నాగమణి, కలమ్మ, విజయ, ఎల్లమ్మ, అనుష పద్మ , మంజుల,తదితరులు పాల్గొన్నారు.


# దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగాలంటే మళ్లీ మోదినే రావాలి

**-బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్**




**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్27:**భారతదేశ అభివృద్ధి ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే సాధ్యపడుతుందని మహబూబా బాద్ జిల్లా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ అన్నారు. మరిపెడ మండలం గుండెపుడి గ్రామం లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బింగి రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిజెపికి ఓటు వేసి బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు . గుండెపుడి గ్రామం లో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణయ్య , మహేష్, సరిత, నాగమణి, కలమ్మ, విజయ, ఎల్లమ్మ, అనుష పద్మ , మంజుల,తదితరులు పాల్గొన్నారు.

## ముఖం చాటేసిన బెంగళూరు ఓటర్లు..

### దాదాపు సగం మంది ఓటింగ్‌కు దూరం

### నగర పరిధిలోని మూడు స్థానాల్లో దాదాపు 50 శాతానికే పరిమితమైన పోలింగ్

### సిటీ వాసుల ఓటింగ్ పెంచడానికి అధికారులు చేసిన ప్రయత్నాలు వృథా

### గ్రామీణ ప్రాంతంలో నమోదయిన మెరుగైన ఓటింగ్



బెంగళూరు:లోక్‌సభ ఎన్నికలు–2024 రెండవ దశ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. వేర్వేరు రాష్ట్రాల్లోని మొత్తం 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పూర్తయ్యింది. ఈ దశలో బెంగళూరు మహానగరం కూడా భాగమయ్యింది. అయితే నగరానికి చెందిన దాదాపు సగం మంది ఓటర్లు ముఖం చాటేశారని పోలింగ్ డేటా స్పష్టం చేస్తోంది. కర్ణాటకలో శుక్రవారం 14 లోక్‌సభ స్థానాలకు ఓటింగ్ జరగగా 69.23 శాతం పోలింగ్ నమోదయింది. అయితే నగరంలోని మూడు అర్బన్ నియోజకవర్గాలలో తక్కువ పోలింగ్ నమోదయింది.బెంగళూరు సెంట్రల్, బెంగళూరు నార్త్, బెంగళూరు సౌత్‌లలో ఓటింగ్ శాతం గణనీయంగా తగ్గింది. బెంగళూరు సెంట్రల్‌లో 52.81 శాతం, బెంగళూరు నార్త్‌లో 54.42 శాతం, బెంగళూరు సౌత్‌లో 53.15 శాతం పోలింగ్ శాతాలు నమోదయాయి. అంటే దాదాపు 50 శాతం మంది ఓటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నట్టు స్పష్టమైంది. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల ఓటింగ్ గణాంకాల విషయానికి వస్తే బెంగళూరు సెంట్రల్‌లో 54.32 శాతం, బెంగళూరు నార్త్‌లో 54.76 శాతం, బెంగళూరు సౌత్‌లో 53.70 శాతం పోలింగ్ నమోదయింది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. అనేక కార్యక్రమాలు చేపట్టింది. వివిధ యాప్‌లను ఉపయోగించేలా ఓటర్లను ప్రోత్సహించారు. సులభంగా పోలింగ్ బూత్‌లను గుర్తించేందుకు వీలుగా ఓటర్ స్లిప్‌లపై క్యూఆర్ కోడ్‌లను కూడా ముద్రించారు. 'మీ అభ్యర్థి ఎవరో తెలుసుకోండి' అనే పేరిట ఒక హెల్ప్ లైన్, పోలింగ్ బూత్‌లకు సంబంధించి అందుబాటులో ఉన్న పార్కింగ్ సౌకర్యాలతో పాటు ఇతర చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ నిరాశే ఎదురైంది.

నగరంలోని పోలింగ్ బూత్‌ల వద్దకు ఓటర్లు రాకపోవడానికి వేసవి తాపం కూడా ఒక కారణమవ్వొచ్చని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదని, తక్కువ పోలింగ్ శాతం నమోదయిందని ఈసీ ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. అయితే బెంగళూరు రూరల్‌లో కాస్త మెరుగ్గా 67.29 శాతం ఓటింగ్ నమోదయింది. అయితే కర్ణాటకలో గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. మాండ్యాలో 81.48 శాతం, కోలార్‌లో 78.07 శాతం పోలింగ్ నమోదయాయి.

# ప్రతి నెలా రూ. 5000 చాలు.. అతి తక్కువ సమయంలోనే కోటీశ్వరులవడం ఖాయం..

ఇటీవల కాలంలో అందరూ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెడుతున్నారు. దానిలో రిస్క్ ఉంటుందని తెలిసినా కూడా దీర్ఘకాలంలో అధిక రాబడి వస్తుందన్న నమ్మకంతో అందరూ పెట్టుబడులు పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ లో కూడా సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్(ఎస్ఐపీ)లో అధికంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ క్రమంలో కనీసం ఒక కోటి రూపాయలను ఎస్ఐపీ ద్వారా సంపాదించడానికి మన ప్రణాళిక ఎలా ఉండాలి?
%ూఞూ%: ప్రతి నెలా రూ. 5000 చాలు.. అతి తక్కువ సమయంలోనే కోటీశ్వరులవడం ఖాయం.. ఈ లెక్క చూడండి..ప్రతి ఒక్కరికీ ఆర్థిక లక్ష్యాలు ఉంటాయి. వాటిని అందుకోడానికి జీవితాంతం కష్టపడుతుంటారు. అయితే ఆ లక్ష్యాలను అధిగమించాలంటే అందుకు తగిన ప్రణాళిక, ఆ ప్రణాళికకు తగిన కార్యాచరణ ముఖ్యం. కేవలం మన ఉద్యోగం చేయడం ద్వారా వచ్చే సంపాదనతోనే అన్ని సాధించలేం. కొంత డబ్బును తెలివిగా పెట్టుబడులు పెట్టడం కూడా తెలుసుకోవాలి. ఇటీవల కాలంలో అందరూ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెడుతున్నారు. దానిలో రిస్క్ ఉంటుందని తెలిసినా కూడా దీర్ఘకాలంలో అధిక రాబడి వస్తుందన్న నమ్మకంతో అందరూ పెట్టుబడులు పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ లో కూడా సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్(ఎస్ఐపీ)లో అధికంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ క్రమంలో కనీసం ఒక కోటి రూపాయలను ఎస్ఐపీ ద్వారా సంపాదించడానికి మన ప్రణాళిక ఎలా ఉండాలి? ఏ విధంగా పెట్టుబడులు పెట్టాలి? తెలుసుకుందాం..డిమాండ్ పెరిగింది..మన దేశంలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఏకమొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లను (ఎస్ఐపీలు) ఇష్టపడతారు, ఎందుకంటే ఎస్ఐపీలు సాధారణ టైం పీరియడ్లో తక్కువ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తాయి. అంతేకాక దీర్ఘకాలంలో అధిక సంపదను నిర్మించడానికి ఉపయోగపడతాయి. ప్రత్యేకంగా ఏకమొత్తంలో ఒకేసారి పెట్టుబడి పెట్టలేని వారికి ఇవి బెస్ట్ ఆప్షన్. దీనిలో నెలకు రూ.100 చొప్పున కూడా పెట్టుడి పెట్టొచ్చు.సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) అనేది ఒక రకమైన పెట్టుబడి పథకం. ఇది పెట్టుబడిదారుడిని మ్యూచువల్ ఫండ్ పథకంలో క్రమం తప్పకుండా నిర్దిష్ట మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ఎస్ఐపీ పెట్టుబడులు వారం, నెలవారీ, త్రైమాసిక లేదా సంవత్సరానికి ఒకసారి చేయవచ్చు. కొన్ని మ్యూచువల్ ఫండ్ హౌస్‌లు రోజువారీ ఎస్ఐపీలను కూడా అనుమతిస్తాయి. ఇవి కాంపౌండింగ్ సూత్రం ఆధారంగా మీ పెట్టుబడులను మంచి ఆదాయంగా మారుస్తాయి.ఉదాహరణకు, 12 శాతం వార్షిక రాబడిని ఊహిస్తే, నెలకు రూ. 1,000 ఎస్ఐపీ మీకు 10 సంవత్సరాలలో రూ. 2.32 లక్షల విలువైన సంపదను పోగుచేయడంలో సహాయపడుతుంది.అదేవిధంగా, రూ. 5,000, రూ. 10,000, రూ. 15,000 ఎస్ఐపీలు రూ. 1 కోటి కార్పస్ ఫండ్‌ను నిర్మించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటాయి. మీరు మీ పెట్టుబడులను ఎక్కువ కాలం కొనసాగిస్తే, మీరు సులభంగా కోటీశ్వరులుగా మారవచ్చు.మీరు మ్యూచువల్ ఫండ్ ఎస్ఐపీలో నెలకు రూ. 5,000 పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, 26 సంవత్సరాలలో మీరు రూ. 1 కోటి కార్పస్‌ను సేకరించవచ్చు. ఇక్కడ వడ్డీ రేటు, సంవత్సరానికి 12 శాతం వద్ద స్థిరంగా ఉంటుందని అనుకుందాం. 26 సంవత్సరాలలో, మీ మొత్తం పెట్టుబడి రూ. 15,60,000 అయితే మీరు రూ. 91,95,560 రాబడిని అందుకుంటారు. 26 సంవత్సరాల తర్వాత మొత్తం కార్పస్ ఫండ్ రూ. 1,07,55,560కి పెరుగుతుంది.ఏడాదికి 12 శాతం వడ్డీ రేటును అంచనా వేసుకుని రూ.10,000 నెలవారీ ఎస్ఐపీతో రూ.1 కోటి లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో చూద్దాం. 20 సంవత్సరాలలో, మీ పెట్టుబడి రూ. 24,00,000, దీర్ఘకాలిక మూలధన లాభాలు రూ. 75,91,479, మెచ్యూరిటీ మొత్తం రూ. 99,91,479 (సుమారు రూ. 1 కోటి) ఉంటుంది.

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

## -మంత్రులు పొంగులేటి,తుమ్మల,మాజీ మంత్రి సంబాని









**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్27:** లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు.కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, పోట్ల కిరణ్ ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు గుంటి భవాని ఇరుకులపాటి ధనలక్ష్మి రాయల కృష్ణవేణి మందపల్లి నాగమణి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ లో మెరిసిన వివేకవర్ధిని విద్యార్థులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఏప్రిల్27:**ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ పూర్వ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో పాఠశాలకు చెందిన చెరుకు యశ్వంత్ 466, కే. రాజు 464, ఎం. సుప్రీంతేజ్ 464, ఎం. రాహిత్య వర్షిని 463, ఐ. అశ్విని 463, బి.నందన్ 462, ఎస్. ధనలక్ష్మి 461, ఎస్. ఆదిత్య 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో పోతుగంటి శృతి 987 మార్కులు, ఎస్వీఎస్ శ్రీ చరణ్ 984, బి.రక్షిత 974, కే. వెన్నెల 971లతో రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని రహిత్య వర్షిణి మాట్లడుచు..
గ్రూప్స్ రాసి ఉన్నత ప్రభుత్వ ఉదోగిగా ప్రజలకు సేవ చేయాలని వున్నది: 463 మార్కులు సాధించిన మలిశెట్టి రాహిత్య వర్షిణి.
పాఠశాల యాజమాన్యం అభినందన తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత డా. శాంతి కృష్ణ ఆచార్యను అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తొలి అక్షరం /పర్వతగిరి,ఏప్రిల్27:**ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సమ్రాట్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య గారిని వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కేఆర్ నాగరాజు శనివారం ఉదయం హనుమకొండ లోని వారి నివాసంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారుడాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం లోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో సుమారు 100 కోట్లతో నిర్మించ తలపెట్టిన బతుకమ్మ తల్లి తొలి దేవాలయం నిర్మాణ నిమిత్తమై మే నెలలో అమెరికాలో పర్యటించనున్న వాషింగ్టన్ డిసి వైట్ హౌస్ లో వికాన వారి అంతర్జాతీయ ప్రోగ్రాంలో, డల్లాస్ లో గ్లోబల్ విశ్వకర్మ వారు నిర్వహిస్తున్న కాన్వికేషన్ లో, సియటెల్ లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహోత్సవాలలో మరియు తదితర తెలుగువారి కార్యక్రమాలలో పాల్గొని బతుకమ్మ తల్లి విశిష్టత విశ్వవ్యాప్తం గావించనున్నారు
ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు వారి నివాస గృహంలో డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య ని అభినందించి అమెరికా పర్యటన విజయవంతం కావాలని బతుకమ్మ తల్లి తొలి దేవాలయ నిర్మాణం వీలైనంత త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుటకు అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయ, సహకారం అందిస్తుందని ఆయన తెలియజేశారుకార్యక్రమంలో చౌటపెల్లి గ్రామ పూర్వ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాసాని ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు క్వింటా సన్నబియ్యం ఆర్థిక సహాయం చేసిన -దుండి వెంకటేశ్వర్లు దుండి సైదులు



**తొలి అక్షరం /దంతాలపల్లి,ఏప్రిల్27:** దంతాలపల్లి మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన యాసాని ఎల్లమ్మ ఇటీవల మృతిచేందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి, వారి కుటుంబానికి క్వింటా సన్నబియమును ఆర్థిక సహాయం చేసిన దుండి వెంకటేశ్వర్లు, దుండి సైదులు, వారి తండ్రి ఐన కీర్తిశేషులు దుండి వీరస్వామి జ్ఞాపకార్థంగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో దుండి రామస్వామి, గునిగంటి మల్లయ్య, యాసాన్ని ఎల్లమ్మ కుటుంబ సభ్యులు యాసాని ముత్తయ్య, యాసాని ఉప్పలయ్య,యాసాని వెంకన్న, యాసాని నరేష్,యాసాని జంపయ్య,యాసాని పరుశరాములు, తదితరులు ఉన్నారు.